ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 17-09-2024 సమయం 1 8-10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవాన్ని ఈరోజు జరుపుకున్నారు. ఇది తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పబ్లిక్ గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమం లో అన్నారు.

2. ఈ ఏడాది నుంచే భూమి లేని వ్యవసాయ కూలీల ఖాతాల్లో 12 వేల రూపాయలు నేరుగా జమ చేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు.

3. అటవీ ప్రాంత చిన్నారుల కోసం మరికొన్ని కంటైనర్ పాఠశాలలను ఏర్పాటు చేయనున్నట్లు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు.

4. హైదరాబాద్ లో గణేశ్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా సాగుతోంది.

**PG DAY:**

హైదరాబాద్ సంస్థానంలో నిజాం పాలన అంతమై 76 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించింది. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్ లో జరిగిన ప్రధానోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గన్ పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్ప గుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. సెప్టెంబర్ 17కు చారిత్రక ప్రాధాన్యం గురించి రేవంత్ రెడ్డి తమ ప్రసంగంలో వివరిస్తూ... ప్రజలు సాయుధ మార్గంలోనూ, సాంస్కృతిక ఉద్యమం ద్వారాను నిజాం నిరంకుశ

పాలనకు అంతం పలికారని తెలిపారు. దొడ్డి కొమరయ్య వంటి ఎందరో నాయకులు తెలంగాణ విముక్తి కోసం చేసిన త్యాగాలను గుర్తు చేశారు. ప్రజాహితమైన, పారదర్శకమైన ప్రభుత్వం కావాలన్న ప్రజల ఆకాంక్షలకు ప్రజాపాలన దినోత్సవం ప్రతీకగా నిలుస్తుందని రేవంత్ రెడ్డి తెలిపారు.

**MID-DAY**

**BHATTI:**

ఈ ఏడాది నుంచే భూమి లేని వ్యవసాయ కూలీల ఖాతాల్లో 12 వేల రూపాయలు నేరుగా జమ చేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గంలోని నాగులవంచలో దళితబంధు రెండవ దశలో 847 మంది లబ్ధిదారులకు 15.32 కోట్ల రూపాయల సహాయానికి సంబంధించిన పత్రాలను ఆయన ఈరోజు అందించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ... తెలంగాణను నిరంకుశాధికారం నుంచి ప్రజాస్వామ్య పాలన వైపు విమోచనం కల్పించిన సెప్టెబర్ 17ను ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య స్ఫూర్తితో సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించామని, దీన్ని వ్యతిరేకించే వారు రాజ్యాంగ, ప్రజాస్వామ్య వ్యతిరేకులని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

**PN**

**SCHOOL:**

పాఠశాలకు పక్కా భవనం నిర్మించడానికి వీలులేని అటవీ ప్రాంతంలో దానికి మారుగా కంటైనర్ స్కూల్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం మొదటిసారిగా అమలులోకి వచ్చింది. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం, కంతాన్ పల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని మారుమూల నివాస ప్రాంతమైన బంగారుపల్లిలో మొట్టమొదటి కంటైనర్ స్కూల్ ను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఈరోజు ప్రారంభించారు. అటవీ ప్రాంతాల్లో విద్యా సంస్థలకు ఎదురవుతున్న మౌలిక సదుపాయాల

సమస్యలను తీర్చి మారుమూల ప్రాంతాల బాలలకు ఈ వినూత్న పాఠశాలలు ఆశా కిరణాలుగా ఉంటాయి. మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర కలిసి ఆధునికమైన ఈ కంటైనర్ స్కూల్ ఆలోచన చేశారు. 10 రోజుల్లో పదమూడున్నర లక్షల రూపాయల ఖర్చుతో ఈ ప్రాజెక్ట్ పూర్తయింది.

**DESK**

**<u>కంటైనర్ స్కూల్ మంత్రి సీతక్క</u>**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అటవీ ప్రాంతం లోని  చిన్నారులకు విద్యను అందించే దృష్టితో  వినూత్నంగా ఆలోచించి కంటైనర్ పాఠశాలను ఏర్పాటు చేశామని అటవీ ప్రాంతాల్లో ఉన్న పరిస్థితుల దృష్ట్యా మరో రెండు మూడు కంటైనర్ పాఠశాలలను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. లోపల వేడి తీవ్రత లేకుండా  ఈ రకం పాఠశాలను ఏర్పాటు చేశామని , వీటిల్లో విద్యార్థులకు తగిన మౌలిక వసతుల ను కూడా ఏర్పాటు చేసినట్లు మంత్రి సీతక్క తెలిపారు.

PTC

**<u>దుద్దిల్ల శ్రీధర్ బాబు</u>**

రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలో విశ్వబ్రాహ్మణులకు కోర్సును ప్రవేశపెడతామని, కరీంనగర్ లోను స్కిల్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ శాఖ  మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. కరీంనగర్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ విశ్వకర్మల శ్రమ లేనిదే విశ్వంలో ఏ పనీ జరగదని అన్నారు.స్కిల్ యూనివర్సిటీలో విశ్వకర్మల నైపుణ్యాన్ని పెంపొందించే కోర్సును ప్రవేశపెడతామని తెలిపారు. కులవృత్తులను ప్రోత్సహించడంలో ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. పరిశ్రమలను ప్రోత్సహించి ఉపాధి కల్పించేందుకు ప్రయత్నిస్తామన్నారు.

పిటిసి, కరీంనగర్

భారీ వర్షాలు

మహబూబాబాద్ జిల్లాలో భారీ వర్షాలు ,వరదల కారణంగా దెబ్బతిన్న గృహాలు బాధితుల వివరాలను క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించా రు. వాటి ఆధారంగా జిల్లాలోని 1790 కుటుంబాలకు 2 కోట్ల, 18 లక్షల రూపాయల నష్టపరిహారం కింద నేరుగా బాధిత కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. వరద బాధిత గ్రామాలలో ప్రతిరోజు పారిశుధ్యం, వైద్య శిబిరాలు, నిర్వహిస్తూ ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

పిటిసి, మహబూబాబాద్

<u>**హనుమకొండ**</u>

హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిని సారించారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి , వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమీక్షా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంతో పాటు వరంగల్ నగరాభివృద్ధి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. నగర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ సిటీ నిధు లు కూడా విడుదలయ్యేందుకు కృషి చేస్తామన్నారు.

PTC

**DAY:**

హైదరాబాద్ సంస్థానంలో 1948 నిజాం పాలన ముగిసిన ఈ రోజును విమోచన దినోత్సవంగా జరుపుకున్నారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో కేంద్ర సాంస్కృతిక శాఖ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రక్షణ దళాలు, అనుబంధ దళాలు సమర్పించిన కవాతును, సాంస్కృతిక బృందాలు హైదరాబాద్ చరిత్రను ప్రతిబింభింపజేస్తూ ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను కిషన్ రెడ్డి తిలకించారు. కేంద్ర మంత్రి మొదట యుద్ధ స్మారకం వద్ద అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈరోజును రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినంగా జరపకపోవడం పట్ల విమర్శలు చేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, బిజెపి సీనియర్ నాయకులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**MSL**

**KISHAN:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టి గత 100 రోజుల్లో వికసిత్ భారత్ సంకల్పాన్ని చేరేందుకు స్థిరంగా ముందుకు సాగుతుందని కేంద్రం బొగ్గు, గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు హైదరాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ ఆయన... గత వంద రోజుల పాలనలో నిర్దేశించిన అన్ని లక్ష్యాలను నేరవేర్చిందని తెలిపారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల సరసన భారతదేశ స్థానాన్ని సుస్థిరం చేసేందుకు ఇనుమడించిన ఉత్సాహంతో ప్రభుత్వం సాగుతోందని ఆయన పేర్కొన్నారు.

**MSL**

**IMMERSION:**

గణేశ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా కొనసాగుతున్నది. 11 రోజుల పాటు పూజలందుకున్న గణనాథులు హుస్సేన్ సాగర్ లో ఈరోజు నిమజ్జనమవుతున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగుతున్నది. రాష్ట్రంలోనే అతి పెద్దదైన 70 అడుగుల ఖైరతాబాద్ గణేశ విగ్రహ్ శోభాయాత్ర హుస్సేన్ సాగర్ వైపు సాగి మధ్యాహ్నం నిమజ్జనంతో పూర్తయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్సేన్ సాగర్ ప్రాంతాన్ని సందర్శించి నిమజ్జన కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు.

**PN**

**డాక్టర్ మల్లు రవి**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సూచించారు. వనపర్తిలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం , శాసనసభ్యుడు తూడి మేఘా రెడ్డి తో కలిసి విద్యా ,వైద్యం,రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా,వైద్యం రంగాలకు ప్రధాన్యత నిస్తున్నాయని తెలిపారు.

పిటిసి

**ALL INDIA RADIO: HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 17th SEPTEMBER, 2024**

**SDP: BSR.** **PAGE NO: 01**

**KISHAN**

Union Minister for Coal and Mines and State BJP President Kishan Reddy announced that Prime Minister Narendra Modi government in its third term completing 100 days today is moving steadily toward the ambitious goals of "Vikasit Bharat Sankalp 2047." Speaking to the media in Hyderabad Kishan Reddy said government had met all the targets set for these initial hundred days. He said the Government will work with renewed enthusiasm to position India alongside the world's developed nations. He also said in the first 100 days, the Modi government has invested 15 lakh crore rupees into key sectors like agriculture and